నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
సోమవారం 3 ఫిబ్రవరి 2025 పేజీలు 8



# ప్రకాశం పంతులు స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి చేద్దాం

- ప్రకాశం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట
- నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా పశ్చిమ ప్రకాశంలో పరిశ్రమలు
- వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి వేగవంతంగా పనులు
- సమన్వయంతో యంత్రాంగం జిల్లాను అభివృద్ధిపథంలో నడిపించాలి
- ఒంగోలులో ఘనంగా ప్రకాశం జిల్లా 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ప్రకాశం పంతుల విగ్రహానికి మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: భిన్నపరిస్థితులున్న జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రకాశం జిల్లా 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం భవనంలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు



బి.ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్‌కుమార్, రాష్ట్ర వ్యవసాయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం గ్రీవెన్స్ హాలులో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు, శిశు మరణాలను తగ్గించి నీటి పారుదల, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చేసి, జిల్లా నుంచి వలసలు వెళ్లకుండా స్థానికంగానే యువతకు ఉపాధి కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. విస్తారంగా ఉన్న భూములను ఈ విధంగా వినియోగంలోకి తెస్తామన్నారు. కనిగిరి ప్రాంతంలో పునరుత్పాదక ఇంధన పరిశ్రమ, గిద్దలూరులో లెదర్ పార్కు ఇందులో భాగమన్నారు. రామాయపట్నం మిగతా 3లో









# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే భవిష్యత్తు

- శ్రీ హర్షణిలో ముగింపు వార్షికోత్సవ వేడుకల్లో దామచర్ల నాగసత్యలత
- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు అవార్డులు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ హర్షిణీ జూనియర్ కళాశాల బాయ్స్ అండ్ గర్ల్స్ క్యాంపస్‌ల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ వార్షికోత్సవ వేడుకల ముగింపు సమావేశానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సతీమణి నాగసత్యలత, కుమార్తె అనిషాలక్ష్మి ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు




చదువుతోపాటు క్రమశిక్షణ కూడా పాటిస్తేనే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు అని తెలియజేశారు. అదే విధంగా డిజేఆర్ ట్రస్టును ఏర్పాటు చేసి సంవత్సరానికి 100 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందజేసే కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన దామచర్ల కుమార్తెలను అభినందించారు. ఈ సందర్భంగా నాగసత్యలత మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో జిల్లాలో విద్యాసంస్థను నిర్వహిస్తూ ఎంతో మందికి ఉచిత విద్యను కూడా అందిస్తూ నంబర్ వన్ స్థానానికి మిగతా 8లో

# నోరు అదుపులో పెట్టుకో బూచేపల్లి

- స్థాయికి మించి పవన్‌కల్యాణ్‌ను విమర్శిస్తే ఊరుకోం
- అయిదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అంధకారం
- ఏడు నెలల కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతిపథం
- దమ్ముంటే వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రజా సమస్యలను లేవనెత్తాలి
- మీడియాతో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్
- విపక్ష నేతలు హుందాగా మాట్లాడాలి: కంది రవిశంకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేదంటే ఊరుకునే ప్రసక్తే లేదని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ హెచ్చరించారు. ఇటీవల జనసేనపై వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆదివారం రవిప్రియ మాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండిపడ్డారు. జగన్మోహన్‌రెడ్డికి పాలన చేతకాక ఆయనను ప్రజలు ఇంటికి



పంపించిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటల్లేదని మిగతా 3లో



# శ్యామల కాశిరెడ్డి కృషి అభినందనీయం

- శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభాపరీక్ష నిర్వహణ
- ముఖ్యఅతిథిగా ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
- విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: పల్లెస్థాయి విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు శ్యామల వెంకట్‌రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి ప్రతిభా పరీక్ష నిర్వహించడం అభినందనీయమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయిలో పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పల్లెస్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకు కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. మాజీ మంత్రి మిగతా 8లో

## పిజిఆర్ఎస్ తాత్కాలిక రద్దు




బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఆమలులో ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి వేరు వేరు ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి ప్రజలు కలెక్టరేట్ కి, ఎస్పీ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

## శ్యామల నవరాత్రుల పూజలో నామన



పిట్టలవానిపాలెం,మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న భగలాముఖి అమ్మవారి దేవస్థానంలో బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శ్యామల నవరాత్రులలో నాల్గవ రోజు శ్యామలా పరమేశ్వరిగా దర్శనమిస్తున్న శ్రీ భగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో పిట్టల వాని పాలెం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్, బాపట్ల ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ సభ్యురాలు, ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ జిడుగు విజయం మాధురి, మూస ప్రసాద్, ఆకిసెట్టి నాగమల్లేశ్వరి, షేక్ అన్సారి, చిల్లపల్లి ఏసోబు, జిడుగు రాజేష్ ఆలయ కమిటీ సభ్యులు, జనసైనికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం ఎడ్యుటెక్ జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: విశ్వం ఎడ్యుటిక్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మాథ్స్ కాంపిటీషన్స్‌ను స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని నలుమూలల నుంచి సుమారుగా 50 పైగా పాఠశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి, ద్వితీయ ప్రైజులు పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే అబాకస్, వేదిక మ్యాథ్స్ పోటీలకు సన్నద్ధం కావాలని విశ్వం ఎడ్యుటెక్ ప్రకాశం జిల్లా ఫ్రాంచైజీ మేనేజర్ బత్తినేని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెసిఐ ఒంగోలు అధ్యక్షులు మేడిశెట్టి వెంకట సుబ్బారావు విచ్చేశారు. కార్యక్రమంలో దండే శ్రీహరి, పెళ్లూరి అనిల్ కుమార్, స్టాఫ్ అందరు పాల్గొన్నారు.

## 4న ఉచిత ఆరోగ్య శిబిరం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా 4 ఫిబ్రవరి 2025న బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ మెడికల్స్ అల్లూరు లో పొన్నూరు బాలాజీ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరము, క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఫౌండర్ ప్రెసిడెంట్ షేక్.ఫజల్ రెహమాన్, ఆర్గనైజర్ జి. శ్రీనివాస్ తెలియజేశారు. జనరల్ ఫిజిషియన్ డాక్టర్. అమృత గరికపాటి, పీడియాట్రిషియాన్ డాక్టర్. రేణు కుమార్, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అస్మా షేక్, పంటి వైద్య నిపుణులు డాక్టర్. గాయత్రి స్పందన పాల్గొని వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.



# అంజుమన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



బాపట్ల, మేజర్‌న్యూస్: అంజుమన్ ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం మెడికల్ క్యాంప్ ఘనంగా జరిగిందని అంజుమన కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంజుమన ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రహీం జానీ మాట్లాడుతూ అంజుమన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 158 మంది వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నారు అన్నారు అంజిమాన్ కమిటీ అనేక పర్యాయలుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఇదేవిధంగా అంజుమన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ కూడా జారీ చేయడం జరిగిందన్నారు. అంజుమన్ సంస్థ అనేది ఒక సేవా దృక్పథంతో బాపట్ల పట్టణంలోని పేద వారికి అండగా నిలిచిందన్నారు. పేద విద్యార్థులకు స్కాల ర్షిప్ తో పాటు చనిపోయిన వారికి మట్టి ఖర్చులతో పాటు వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం కూడా అందిస్తున్న అన్నారు .అంతేకాకుండా పట్టణంలోని బరియల్ గ్రౌండ్ బాగోగులు కూడా అంజుమన సంస్థ నిర్వహిస్తుందన్నారు. అనంతరం విశిష్ట అతిధి అయిన ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అంజుమన సంస్థ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు దేవుడు అంజుమన్ సంస్థకు అండగా ఉండాలని నా వంతు పూర్తి సహాయ సహకారాలు అన్జమాన్ కమిటీకి ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపార. పట్టణ టిడిపి అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 30 మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇప్పించి వారందరికీ సర్టిఫికెట్లు కూడా అందించడం గర్వకారణం అన్నారు . అంజుమన్ సంస్థ విద్యను ప్రోత్సహించి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇప్పించడం చాలామందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జమ్రుద్ భాష జనసేన సమన్వయకర్త నామ వెంకట శివ నారాయణ అంజుమన్ కమిటీ సెక్రటరీ అబ్దుల్ కరీం కమిటీ సభ్యులు మతపద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా అవతరణ దినోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో పట్టణ బీజేపీ ఆఫీస్‌లో ప్రకాశము జిల్లా అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లా నుండి ప్రకాశం జిల్లా 1972 ఫిబ్రవరి 2 తేదీన టంగుటూరి ప్రకాశం పంతులు గుర్తుగా ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ఆంధ్ర సింహం తెల్లదొరలకు ఎదురొడ్డి గుండె చప్పుడు గుర్తు గా ఏర్పాటు చాల సంతోషం ప్రతి పౌరుడు ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశం పట్ల తోటి పౌరుల పట్ల భాధ్యతగా మెలగాలని, దేశ ఆర్థికాభివృద్ధిలో భాగ స్వామ్యము పాలు పంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, బీజేవైఎం ఉపాధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీర చక్రం, నాయకులు పాల్గొన్నారు.

# ముద్ర రుణాలు బ్యాంక్ ఆంక్షలు లేకుండా అందాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముద్ర పథకాన్ని ప్రవేశపడితే కార్మికులకు రుణాలను మంజూరు చేసే విషయంలో బ్యాంక్ అధికారులు ఆంక్షలు విధించి చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేయటం దారుణమని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మండిపడ్డారు.ఆదివారం భట్టిప్రోలు లోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ముద్ర పదకం ద్వారా రుణాలు పంపిణీ చేయాలని అందుకు సంబంధించి అర్హులైన కార్మికుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని చేనేత,జౌళీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో సదరు అధికారులు సహకార సంఘాల ద్వారా కార్మికుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను భట్టిప్రోలు లోని ఆంధ్రాబ్యాంక్ కు పంపగా వాటిని పరిశీలించిన బ్యాంకు మేనేజర్ దరఖాస్తు దారులైన కార్మికులను బ్యాంక్ కు పిలిపించి తమ బ్యాంక్ లో ఖాతాలు ఉండి,గత ఆరు నెలలుగా లావాదేవీలు జరుపు తున్న వారికి మాత్రమే రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని,కొత్తగా ఖాతాలు ప్రారంభించేదిలేదని చెప్పడం చూస్తుంటే రుణాలు మంజూరు చేసే ఆలోచన బ్యాంక్ అధికారి కి లేనట్లుగా విషయం స్పష్టమవుతోందని బాలాజీ అన్నారు.బ్యాంక్ లలో ఖాతాలు లేని కార్మికులకు ఖాతాలను ప్రారంభించి, లావాదేవీలు లేని ఖాతాలను పున రుద్దరించి అర్హులైన చేనేత కార్మికులకు ముద్ర రుణాలు మంజూరు చేసేలా జిల్లా కలెక్టర్,జిల్లా జౌళీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎ.పి. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోట్టేశ్వరరావు,సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు,చేతి వృత్తి దారులు సమాఖ్య సభ్యులు వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఎమ్మెల్యే



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని చందోలు గ్రామంలో కర్లపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాజా మొహిద్దీన్ కుమార్తె వివాహ మహొత్సవ కార్యక్రమ ంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో పిట్టలవాని పాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్, నియాజి, నిజం, మీరా, పిట్ల వసంత రెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## వైద్యశిబిరంలో నామన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద గల మసీదులో అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం వల్ల అనేకమందికి వైద్య సదుపాయాలు అందుతాయని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక మెడికల్ క్యాంపులు మీడియా,మానవత సేవ సంస్థ నిర్వహించాలని ఆయన కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం పేదలకి వైద్య సదుపాయాలు అందించడంలో ముం దు ఉంటుందని తెలియజేశారు. బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస్, అంజుమాన్ కమిటీ అధ్యక్షులు రహీం జానీ, చాపల వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ భాషా, అంజుమాన్ కమిటీ సభ్యులు కూ టమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్



బాపట్ల, మేజర్‌న్యూస్: యాచుకులకు భోజనం దుప్పట్లు పంపిణీ చేసిన... బాపట్ల అడిషనల్ ఎస్పి టిపి విఠలేశ్వర్. బాపట్ల పట్టణంలో ఉన్న శివాలయం దగ్గర ఉన్న యాచుకులకు శనివారం సాయంత్రం బాపట్ల అడిషనల్ ఎస్పీ భోజనం దుప్పట్లను పంపిణీ చేశారు.. సందర్భంగా వారు మాట్లాడుతూబీ అనాథలను యాచుకులకు పట్టణంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. యాచకులు ప్రతినిత్యం రాత్రి సమయంలో దేవాలయాల దగ్గర ఫుట్ పాత్ లపై నిద్రిస్తున్నారు వారికి కొంత ఉపశమనం కల్పించడానికి నా వంతుగా దుప్పట్లు అలాగే భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే సమాజంలో ఉన్నటువంటి వారికి మన వంతు సాయం చేయాలని ఆయన అన్నారు.. వారి వెంట ఏవో బిల్ల శ్రీనివాసరావు ఉన్నారు.

# ప్రకాశం పంతులు స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి చేద్దాం

**మొదటి పేజీ తరువాయి** పోర్టు, హార్టికల్చర్ యూనివర్సిటీ ఉన్న కందుకూరు నియోజకవర్గం కూడా త్వరలోనే ప్రకాశం జిల్లాలో విలీనం అవుతుందని మంత్రి చెప్పారు. భారత్ పెట్రోలియం రిఫైనరీ యూనిట్ కూడా త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. పొగాకు అనుబంధ పరిశ్రమలు కూడా జిల్లాలో ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా కూడా ఇటీవల ముఖ్యమంత్రి జరిపిన దావోస్ పర్యటనలో చర్చలు జరిగినట్లు మంత్రి తెలిపారు. నదులను అనుసంధానం చేయటంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ఈ పరిణామం కూడా జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంతో పాటు నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా జిల్లాలో అవసరమైన చోట చెక్ డ్యాముల నిర్మాణాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బేస్తవారిపేట నుంచి ఒంగోలుకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను ఈ ఏడాదే ప్రారంభిస్తామన్నారు.

**జిల్లా అభివృద్ధికి కృషి : కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ విజన్-2047లో రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ప్రస్తావించిన పది సూత్రాలను పరిగణనలోకి తీసుకొని ఆ కోణంలో జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. భౌగోళికంగా రాష్ట్రం లోనే ప్రకాశం జిల్లా అతి పెద్దదని, అభివృద్ధి పరంగానూ అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ దిశగానే జిల్లా విజన్ డాక్యుమెంటును రూపొందించామన్నారు.

**యంత్రాంగం సమన్వయంతో అభివృద్ధి చేయాలి:**
**ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పరంగా ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు.

**అభివృద్ధి మనందరి బాధ్యత: ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్**



సంతనూతలపాడు శాసనసభ్యులు మాట్లాడుతూ గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల నుంచి వెనకబడిన ప్రాంతాన్ని వేరుచేసి ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేశారన్నారు. ఆ వెనుకబాటుతనాన్ని అధిగమించి అభివృద్ధిలో దూసుకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు.

**పర్యటక రంగ ప్రకాశం చేద్దాం:**
**టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ**



టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. సువిశాలమైన తీర ప్రాంతాన్ని, వివిధ సందర్శనీయ ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకంగా ప్రకాశం పరిఢవిల్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



**ఆక్వా రంగం పురోగతికి చర్యలు: మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**

మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజన్ అయిన ఆక్వా రంగం పురోగతి సాధించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**దళితుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**
**మాల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ విజయకుమార్**



మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ విజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకాశం జిల్లాలోనే అధిక సంఖ్యలో దళితులు ఉన్నట్లు చెప్పారు. వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వలసలను నివారించి వారికి స్థానికంగానే ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దిశగా వారిలో నైపుణ్యం పెంచేలా ప్రభుత్వం దృష్టి సారించినట్లు చెప్పారు.

**అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి:**
**వ్యవసాయ కమిషన్ వైస్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో జిల్లా ముందడుగు వేసేలా ఈ ఆవిర్భావ వేడుకల్లో ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులతో పాటు వివిధ రంగాలలో ప్రతిభ చాటి జిల్లా ఖ్యాతిని పెంచిన పలువురిని ఈ సందర్భంగా అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో డిఆర్ఓ బి.చినఓబులేసు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకో బూచేపల్లి

**మొదటి పేజీ తరువాయి** మాట్లాడుతున్న వైసిపి నాయకులకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పింఛన్ల పెంపు, గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక వంటి పథకాలు వైసిపి నేతల కంటికి కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడాలని సూచించారు. బూచేపల్లి శివ ప్రసాద్ వ్యాఖ్యలు చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎవరో వైసిపి నాయకుత్తులకు తెలియదని, అటువంటి శాఖకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వన్నె తెచ్చారన్నారు. మైనర్ పంచాయతీలకు రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు 25 వేలు ఇచ్చి అభివృద్ధికి చర్యలు తీసుకున్నారన్నారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయన్నారు. ఇకనైనా వైసిపి నేతలు అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. మాజీ మంత్రి బాలినేని ఆధ్వర్యంలో ఒంగోలుకు చెందిన పలువురు కార్పొరేటర్లు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరుతున్న విషయంపై విలేకరుల అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తమకు ఏటువంటి సమాచారం లేదని బదులిచ్చారు. తనతో కార్పొరేటర్‌లు ఎవరు టచ్‌లో లేరని, పార్టీలో ఎవరు అయిన చేరవచ్చని తెలిపారు. పవన్ కళ్యాణ్ బాటలో అంతిమంగా అందరూ పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. రవిశంకర్ గ్రూప్స్ అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో అందరూ విధి విధానాల ప్రకారం నడుచుకోవాలని హితవు పలికారు. దేశం ఆంధ్ర ప్రదేశ్ వైపు చూస్తుందంటే అది ఒక్క పవన్ కళ్యాణ్ ద్వారానే సాధ్యమైందని తెలియజేశారు. ప్రకాశం జిల్లాలో మొదట నుంచి జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వ్యక్తి రియాజ్ అన్నారు. పార్టీ ఆదేశాలు, రియాజ్ సూచనలతో జిల్లాలో పార్టీని బలోపతం చేస్తామన్నారు. సమన్వయంతోనే కూటమి ప్రభుత్వం నడుస్తోందన్నారు. రానున్న రోజుల్లో సమిష్టి అవకాశాలు అందరికి వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు చిట్టెం ప్రసాద్, కళ్యాణ్ ముత్యాల, పిల్లి రాజేష్, కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకయ్య, పాల్గొన్నారు.

## కట్టావారిపాలెం గ్రామంలో వైద్యశిబిరం



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ మన ఊరి ఆరోగ్య వికాసం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించి 35 మందికి ఉచిత వైద్య పరిక్షలు చేశారు. ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యులు డా.కంకణాల కృష్ణ మోహన్, ఆసుపత్రి సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. డా.కృష్ణ మోహన్ మాట్లాడుతూ బి.పి, షుగరు వ్యాధులు మామూలు వ్యాధుల వలే జబ్బులు కాదనీ శరీరంలొ కొన్ని గ్రంధులు సరిగా పనిచేయక పోవండం, ఇతర సాంకేతిక కారణా వలన ఏర్పడే మెటబాలిజం లోపాలని అన్నారు. 40 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు అప్పుడప్పుడు షుగరు, బిపి పరీక్షలు చేయించుకుని రోగ నిర్ధారణ చేయించు కోవడం ముఖ్యమని అన్నారు. అశ్రద్ధ చేస్తే ముప్పు తప్పదనీ, అందరూ ధ్యానం, యోగ వంటివి సాధన చేస్తూ ప్రశాంత జీవితం అలవాటు చేసుకోవాలని అన్నారు. ధీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా పరిక్షలు చేయించుకుంటూ, మందులు వాడటం ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, వీరమోసు మస్తాన్‌రావు, మానికొండ వెంకటేశ్వర్లు, రావెళ్ళ చెంచయ్య, రావెళ్ల వర వర్ధనరావు, ఆరోగ్య భవనం దాత గుంటుపల్లి కోటయ్య, గ్రామ ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కళాపరిషత్ పురస్కారం అందుకున్న డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్:పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావుకు ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈదుర హరిబాబు, రాజు ట్యుటోరియల్స్ అధినేత కృష్ణంరాజు చేతుల మీదగా ఎన్టీఆర్ కళాపరిషత్ పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్టీఆర్ కళాపరిషత్ 25వ వసంతోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ పాటలు పోటీలను నిర్వహించగా, పోటీలలో ప్రతిభ కనబరిచిన డాక్టర్ మద్దాలి మాధవరావును అభినందించి ప్రశంసించి ఎన్టీఆర్ కళా పరిషత్ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. చీమకుర్తి పట్టణంలో ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, అంతేకాకుండా త్వరలో ఘంటసాల విగ్రహం ప్రక్కనే గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ఈదర హరిబాబు కృష్ణంరాజులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మామూర్తి, అన్నమయ్య మురళి, శ్రావ్య రెడ్డి, ఉష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాలి మాధవరావును గాయని గాయకులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాకులు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ అంకమ్మ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: రామాయపట్నం గ్రామానికి చెందిన అప్పాడి సురేష్ రామాయపట్నం పల్లెపాలెం వద్ద అక్రమంగా మద్యం అమ్ముటకు ప్రయత్నం చేస్తుండ గా పోలీస్ వారిని చూసి పారిపోయి, వదిలి పోయిన 10 అక్రమ మద్యం బాటిల్లను ఎస్ఐ కె.అంకమ్మ ఆదివారం స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నామినేటెడ్ పదవులపై ఆశావాదులు ఎదురుచూపు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నామినేట్ పదవులు త్వరగతిన భర్తీ చేయాలని ప్రకటించడంతో ఆయా పార్టీ నాయకులు, ఆశావాదులు కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు, పెదకొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు గట్టినేని అయ్యన్న ఆదివారంటిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఒంగోలు నగరం మంగమూరు రోడ్డులో గల సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో పెద్దకొత్తపల్లి గ్రామ నాయకులు నల్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గట్టినేని అయ్యన్నను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ వారిని టీడీపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగు యువత మండల అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు( పి.ఎస్.ఆర్) పెద్దకొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు నల్లూరి వెంకట్రావు, మలసాని వెంకట రమణరావు, మలసాని కోటేశ్వరరావు , నల్లూరి చింపిరయ్య, అశోక్, నల్లూరి శ్రీను, నర్రా శ్రీనాథ్ పాల్గొన్నారు.


## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం నాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో 19 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు ఆయన తెలిపారు.

## లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




సంతమాగులూరు మేజర్ న్యూస్: ఈనెల7వ తేదీన హైదరాబాదులో జరగనున్న లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి మండలం నుండి మాదిగ సోదరులు హాజరుకావాలని అద్దంకి నియోజకవర్గ మాదిగ పోరాట సమితి ఇంచార్జ్ రమేష్ మాదిగ కోరారు ప్రతి గ్రామం నుండి మాదిగ సోదరులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేంద్ర లెక్క పోగు వెంకట్రావు జిర్రా విజయబాబు ఏ కోటేశ్వరరావు అనంతవరపు దేవా పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని పిట్టువారి పాలెం గ్రామం నందు శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండ య్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవ ంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పిట్టు వారిపాలెం ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పదవి విరమణలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముత్తు ముల భాస్కర్ రెడ్డి కళ్యాణ మండపంలో గిద్దలూరు మండలం, వేములపాడు గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన గోపిరెడ్డి ఓబులరెడ్డి దంపతులను గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి పూలమాల శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీనారాయణస్వామికి ప్రత్యేక అలంకరణలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాం చిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనా రాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక అలంకర ణలు చేసి విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూల విరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువ స్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు భోజనవితరణ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, స్థానికులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ మాస్టర్ ట్రైనర్ మేరికి సన్మానం

దర్శి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదగా ఉత్తమ మాస్టర్ ట్రైనర్‌గా అవార్డు అందుకున్న వై.మేరీ డేటి ల్లాను ప్రకృతి వ్యవసాయక సిబ్బంది ఆదివారం ఘనం గా సన్మానిం చారు. దర్శి మండలం వెంకటా చలం పల్లి సచివాల యంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఆమెను దర్శి, దొనకొండ, కురిచేడు, పొదిలి మండలాలకు చెందిన ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ వై.మేరీ డేటిల్లాను సాలు వాలు పూల దండలతో ఘనంగా సత్కరించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మేరీ డేటిల్లా మాట్లాడు తూ తాను జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు



అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. తనకు ఉత్తమ అవార్డు రావడానికి సహకరించిన ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా డిపిఎం సుభాషిణి, జిల్లా కార్యాలయ ఎన్ ఎఫ్ఏలకు, డీఈవో, అకౌంటెంట్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎల్ 2లు జి.మురళీకృష్ణ, కోటేశ్వరమ్మ, డి.మూర్తియ్య, డిఎంఎంటి ఆనందపాల్, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషి, మోదీ సహకారంతోనే రాష్ట్రానికి నిధులు

దర్శి, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్ పూర్తిగా రాష్ట్ర పురోభివృద్ధికి దోహద పడే విధముగా ఉందని, మహి ళలు ఆర్థికంగా అభివృద్ధికి దోహదం చేస్తుందని, దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్డీయే బంధం, సీఎం చంద్రబాబు కృషి, రాష్ట్రం పట్ల ప్రధాని మోదీ ప్రత్యేక ఆదరణ బడ్జెట్ కేటాయింపుల రూపంలో మరోసారి స్పష్టంగా కనిపించిందన్నారు. కూటమిపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న అపారమైన నమ్మకం, అందిం చిన అఖండ విజయం కేంద్ర నుంచి నిధుల రూపంలో వరదగా తిరిగి వస్తోందన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన బడ్జెట్‌లో, ఈ బడ్జెట్‌లో కూడా రాష్ట్రం పేరు పెట్టి మరీ ప్రత్యేక కేటాయింపులు ఇవ్వడం, ప్రాజెక్టుల వారీగా నిధులు ఇవ్వడం పట్ల కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు గతేడాది ఇచ్చిన రూ. 5,512 కోట్ల కంటే రూ.424 కోట్లు అదనంగా రూ.5936 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడి పూర్తిపై ఆశలు, నమ్మకాన్ని కలిగించిందన్నారు. ఎన్డీయే కొత్త ప్రభుత్వంలోనే పోలవరం తాజా డీపీఆర్ ఆమోదించారని డాక్టర్ లక్ష్మీఅన్నారు.తద్వారా రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు వచ్చిన నిధుల్లో ఇవే అత్యధికం అన్న ఆమె ప్యాకేజీలో భాగంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడంతో ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే సమయంలో విశాఖకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ప్యాకేజీని అమల్లోకి తేవడం రాష్ట్రంలో, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాల చిత్తశుద్ధికి



నిదర్శమన్నారు. ఇటీవల ప్రకటించిన 11,917 కోట్లు ప్యాకేజీని నిజం చేస్తూ పాత బడ్జెట్‌లో కేటాయింపుల్ని 620 కోట్ల నుంచి 8వేల 622 కోట్లకు పెంచడం, కొత్త బడ్జెట్‌లో 3,295 కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు, పీఎం మోదీ సంకల్పం కారణంగానే సాధ్యమైందన్నారు. బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించిన జల్‌జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవలే అందుకు సంబంధించి రాష్ట్రం తరఫున రూ.70వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు ఇచ్చిన నేపథ్యంలో సింహ భాగం మేలు జరిగే అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ఎంపీలు ముందు నుంచి అన్ని రంగాలు, శాఖల వారీగా శ్రద్ధ తీసుకుని ప్రయత్నాలు చేయడం కారణంగా గత బడ్జెట్ కేటాయింపులు, ప్రకటల్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఆర్థికమంత్రి చెప్పడం కూడా రాష్ట్రానికి మంచి పరిణామంగా పేర్కొన్నారు. ఇవి కాకుండా మౌలిక సదుపాయల కల్పనకు కేంద్రం ప్రకటించిన రూ.1.5లక్షల కోట్ల ప్యాకేజీలో ఏపీకి మంచి నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పరోక్షంగా అమరావతి, మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వ్యవసాయం, విద్య రంగాల్లో భారీగా నిధుల రాకకు అవకాశం ఉందని ఆ మార్గాల్ని సద్వినియోగం చేసుకుంటామని డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా: ఎస్పీ దామోదర్

కంభం, మేజర్‌న్యూస్: జిల్లాలో నేరాలను నియం త్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. కంభం మండలం, కందులాపురం గ్రామానికి చెందిన కేతం శ్రీనివాసులు (ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రెసెంట్ మరియు సభ్యులు) ఆది వారం కంభం పోలీస్ స్టేషన్ లో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ కి అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ డిజెఐ ఎయిర్3ఎస్, దీని విలువ 1,60,000 విలువ గల కెమెరాను అందచేశారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహుకరించడం అభినంద నీయ మని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞత లు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచిం గ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగత నాలు, రద్దీ ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే ందుకు, ఇతర నేరాలు జరిగేందుకు



అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ విఐపి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. డ్రోన్స్ వినియోగంపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ తో పాటు మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కంభం సిఐ మల్లికార్జున రావు, గిద్దలూరు సిఐ రామకోటయ్య, కంభం ఎస్సై నరసింహారావు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా పోలేరమ్మ గ్రామోత్సవం



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని రావిపాడు గ్రామంలో పోలేరమ్మ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. ఎంతో చారిత్రాత్మక ఆలయ ప్రాధప్ర తిష్ట జరిగి ఏడాది అయిన సందర్భంగా నిర్వహించిన గ్రామ దేవ తోత్సవం భక్తుల భోనాలు, తప్పెట్లు, భక్తుల పూనకాల మద్య కనుల విందుగా జరిగింది. గ్రామ సాంప్రదాయ ప్రకారం జరిగిన ఈ ఉత్సవం గ్రామంలో ని పొలిమేర్ల దేవతలు, బొడ్డురాయ్‌లకు పసుపు, కుంకుమ, సారెలు సమర్పించిన అనంతరం ఆల యంలో పోలేరమ్మ, పోతు రాజులకు ప్రత్యేక అలంక రణ పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించగా గ్రామంలోని పోలేరమ్మ పై తమ భక్తిని చాటుతూ ప్రతి ఇంటికి ఒక బోనం ఎత్తుకొని భారీ ఎత్తున మహిళలు రోడ్డుపైకి రావడంతో మాడవీదు లన్ని బోనాల జాతరను తలపించా యి. గ్రామోత్సవం ముగిసిన అనంతరం అమ్మవారికి మహిళలు తమ బోనాలు సమర్పించి తమ గ్రామాన్ని చల్లగా చూడా లని ఆ పోలేరమ్మను దర్శించుకుని వేడుకున్నారు.

# బి.టి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఓ.వి రోడ్డు మాల్యాద్రి కాలనీ వద్ద నుండి మహాదేవపురం గ్రామం వరకు 120 లక్షల రూపాయలతో నిర్మించే బి.టి రోడ్డుకు మరియు పలుకూరు అడ్డ రోడ్డు వద్ద నుండి పలుకూరు గ్రామం వరకు 200లక్షల రూపాయలతో నిర్మించే బి.టి రోడ్డులకు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎవరు చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు తదితర మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలకే ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాబోయే రోజులలో కందుకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కనెక్టివిటీ రోడ్లు నిర్మాణమునకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, బొద్దులూరి కొండలరావు, చిట్టా హరికృష్ణ, అల్లం వెంకటేశ్వర్లు,రాయపాటి శ్రీనివాసరావు, చెంబేటి వీరాంజనేయులు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# శివం ఫౌండేషన్ ఫౌండర్ శ్రీహరికి సన్మానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సమాజ సేవలో శివం ఫౌండేషన్ వారి సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఒంగోలులో ప్రగతి భవనంలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి ప్రకాశం జిల్లా ఆవిర్భావం నుండి ఈప్పటి వరకు అభివృద్ధి చెందుతూ ఉందని వక్తలు కొనియాడారు. అనాథలు యాచుకులకు నిత్య అన్నదానం, శివం శరణాలయం ఏర్పాటుచేసి అనాథ వృద్ధులను ఆశ్రయం కల్పిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చీమకుర్తి పట్టణానికి చెందిన శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డిబివి.స్వామి, సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్, మరియు ఒంగోలు శాసనసభ్యులు దామాచర్ల జనార్ధన్‌రావు, జిల్లా కలెక్టర్ తమీమ్ అనర్సియా,రాష్ట్ర టూరిజం చైర్మన్ శ్రీ. నూకసాని బాలాజీ, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ బాబు,రాష్ట్రమారిటైం బోర్డు చైర్మన్ దామాచర్ల సత్య, రాష్ట్ర అగ్రికల్చర్ చైర్మన్.ఎం. శ్రీనివాసరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల కేసులో ఉపాధ్యాయుడి సస్పెండ్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలం కాటంవారి పాలెంకు చెందిన ఉపాధ్యాయుడు గోపనబోయిన రవికుమార్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి విధుల నుంచి సస్పెండ్ చేశారు. మండల పరిధిలోని వెల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రవికుమార్ బాలికలను లైంగికంగా వేధిస్తున్నారన్న ఆరోపణలతో శనివారం విచారణ అధికారులు విచారణ చేపట్టారు. వారి విచారణలో తుదినివేదికను కలెక్టర్‌కు సమర్పించగా జిల్లా కలెక్టర్ అతనిని విధుల నుంచి తొలగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్‌ను ఆదేశించారు. ఆమె ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదివారం మధ్యాహ్నం సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు. అనంతరం మద్దిపాడు పోలీస్‌స్టేషన్లో ఆ ఉపాధ్యాయునిపై ఫిర్యాదు చేశారు.

# జిల్లా గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం'



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమంలో ముందుగా పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. తదుపరి జాలాది మోహన్ (ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు, ఉపాధ్యాయులు కవి, రచయిత,సోషల్ వర్కర్) పిల్లలకి మోటివేషన్ కథలు భోదించటం జరిగింది. వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మీరే రేపటి దేశ నేతలు అలాంటి విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణతో నడుచుకున్న ఎడల గొప్ప వ్యక్తులు కాగలరు. విద్య అనేది ప్రతి మనిషికి మొదటి, ప్రధానమైన హక్కు. విద్య లేకుంటే మనం అసంపూర్ణం. జీవితాంతం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ దిశగా పని చేస్తూ ముందుకు సాగడానికి విద్య మనకు తోడ్పడుతుంది. ఇది మన జ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తుంది. విద్య పరిపక్వతను తెస్తుంది. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు మంచి పునాదులు వేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది యస్.అనిల్ బాబు, పాఠకులు పాల్గొన్నారు.

# పేస్‌లో ఘనంగా ముగిసిన జేఎన్టీయూకే బాల్ బ్యాడ్మింటన్ పోటీలు




టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 1, 2వ తేదీల్లో నిర్వహించిన జేఎన్టీయూకే అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ముగించడం జరిగినది. ఈ పోటీలలో పురుషుల విభాగంలో ప్రథమ స్థానం ఎస్ఆర్‌జిఈసి కాలేజ్ గుడ్ల వెల్లూరు ద్వితీయ స్థానం ఎల్‌బిఆర్‌సి ఈ కళాశాల మైలవరం తృతీయ స్థానం పేస్ కళాశాల ఒంగోలు మరియు చలపతి కళాశాల గుంటూరు అలాగే మహిళల విభాగంలో ప్రథమ స్థానం ఎస్ఆర్‌జిఈసి కళాశాల గుడ్ల వెల్లూరు ద్వితీయ స్థానం ఎస్ఎస్ఐఈటి కళాశాల నూజివీడు తృతీయ స్థానం పేస్ కళాశాల ఒంగోలు, సెయింట్ ఆన్స్ మేరీ కళాశాల గుంటూరు విజేతగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ విజేతలుగా నిలిచిన జట్లకు ట్రోఫీలను అందజేశారు అదేవిధంగా జెఎన్టియుకే అంతర కళాశాల సెక్రటరీ డాక్టర్ జిపి రాజు, సెలక్షన్ కమిటీ మెంబర్స్ శివశంకర్, రాజేంద్రబాబు హేమ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో యూనివర్సిటీ పురుషుల మరియు మహిళా జట్లను సెలెక్ట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి కళాశాల మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కేష్, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐ.మధుసూదన్ రావు, ఫిజికల్ డైరెక్టర్ రాజు గెలుపొందిన జట్లను అభినందించారు.




# ఎన్డీఏ ప్రభుత్వ పథకాలను పేదలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలి





పొదిలి మేజర్‌న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా కార్యకర్తలు పని చేయాలని మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు కోరారు. ఆదివారం జరిగిన బిజెపి మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికసిత భారత్ లక్ష్యంగా సబ్కా సాత్, సబ్కా వికాస్ నినాదంతోటి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశ అభివృద్ధికి బాటలు వేసే విధంగా బడ్జెట్ ఉందని తెలియజేశారు.జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పునాది అని కార్యకర్తలందరూ కష్టపడి పని చేస్తే ఎంతటి విజయాన్ని అయినా అందుకోవచ్చని గత మూడు పర్యాయాలుగా నరేంద్ర మోడీ కి లభించిన విజయమే నిదర్శనమన్నారు.ఏపీ లో కూడా కార్యకర్తలందరూ పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. కార్యక్రమానికి బిజెపి పొదిలి టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్. పొదిలి మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి. ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాదర్‌బాషా. బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య. సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కిరణ్. చిట్టెం శెట్టి శ్రీనివాసులు. నూతక్కి నాగేశ్వరరావు, తానికొండ నాగేశ్వరరావు, దాసరి మల్లీ నాయకులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలువురిని పరామర్శించారు. చినమల్లవరం గ్రామంలో చిలుకూరి వాసుబాబు అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆదివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి వాసుబాబు గ పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి వాకబు చేశారు. గ్రామంలో చిలుకూరి అనంత రామయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి అనంత రామయ్యను పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. గ్రామంలో వాడపల్లి చినఅంజమ్మ పక్షవాతంతో బాధపడుతుండటంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వెల్లటూరి వెంకటేశ్వర్లు కంటి సమస్యతో బాధపడుతుండటంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి పరామర్శించారు. బూదవాడ కు చెందిన గుండా సాంబశివరావు ఇటీవలే గుండె సమస్యతో మరణించగా గొట్టిపాటి రవి కుమార్ వారి ఇంటికి వెళ్లి సాంబశివరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. బూదవాడకు చెందిన చేజర్ల వీరాస్వామి గుండె సమస్యతో ఇటీవలే మరణించగా మంత్రి గొట్టిపాటి వారి ఇంటికి వెళ్లి వీరాస్వామి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని కల్లంవారిపాలెం గ్రామానికి చెందిన మండల తెలుగు యువత అధ్యక్షుడు భవనం వెంకట్రామిరెడ్డికి ఇటీవలే ప్రమాదవశాత్తు చేతికి గాయం అవ్వగా, మంత్రి గొట్టిపాటి వెంకటరామిరెడ్డి ఇంటికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని పరామర్శించారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో గొనుకుంట్ల మనోహర్ బాబు లివర్ సమస్యతో బాధపడుతుండటంతో ఆదివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మనోహర్ ఇంటికి వెళ్లి మనోహర్‌బాబును పరామర్శించారు. ఆరోగ్య పరిస్తితి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాలిన రామ సుబ్బారావు, రావూరి రమేష్, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కరి వెంకట సుబ్బారావు, గొట్టిపాటి కాజా స్వామి, చిలుకూరి వెంకటేశ్వర్లు, కొల్లా రవీంద్రబాబు, వలి, ఉన్నం రవి, వరపర్ల సుబ్బారావు, అమర్తపూడి చిన్న, గుడిబండ్ల చిన్న ఆదిరెడ్డి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి , సుబ్బారెడ్డి పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 100 మందికి ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆకుకూరలు తీసుకొంటు కొద్ది పాటి వ్యాయామం చేయడం ద్వారా బీపీ షుగర్ అదుపు లో ఉంటుందని ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు అన్నారు. కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం పేరలి నరసయ్య తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త మంతెన సత్యనారాయణ రాజు సహకారంతో ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రామ్మోహన్ రావు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా నెలకు సరిపడా మందులను అందజేసి శిబిరంకు వచ్చిన వారందరికీ అన్న ప్రసాదంను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వామి పూర్ణానంద మహరాజ్, ఏ వెంకటేశ్వర్లు,జిడుగు బాల కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి,మణి ,సత్యవతి ,స్వామి ,లక్ష్మీ ప్రసన్న సాంబశివరావు ,పార్వతి,తునుగుంట్ల లలిత బాబు,తునుగుంట్ల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్యశిబిరాలను ఉపయోగించుకోవాలి



కర్లపాలెం, మేజర్ న్యూస్.గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని సత్యసాయి ట్రస్ట్ వాలెంటర్ ముదునూరి శివనాగరాజు అన్నారు.కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి గుడి ప్రాంగణంలో సత్యసాయి సుజల స్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శివనాగరాజు మాట్లాడుతూ పెద్దింటమ్మ గుడి ప్రాంగణంలో ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రతిరోజు సాయంత్రం 5.30 నుంచి 7.30 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.ఈ శిబిరంలో ప్రతిరోజు 15 నుంచి 25 మంది వైద్య సేవలు పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్,దొంతులూరి గోపాలరాజు, ఫార్మాసిస్ట్ గోపిక ,సిబ్బంది వజ్రం పాల్గొన్నారు.

## ఎస్ఐ అజయ్‌బాబు మానవత్వం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు డొంక సమీపంలో జరిగిన ప్రమాదంలో గాయపడి రహదారిపై పడి కొన ఊపిరితో కొట్టు మిట్టలాడుతున్న గోళ్ళ ఏడుకొండలు (32) అనే యువకుడ్ని మానవతా దృక్పథంతో ఆదివారం సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు తన పోలీస్ వాహనంలో ఎక్కించుకొని చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఒంగోలు ఎన్జీవో కాలనీకి చెందిన ఏడుకొండలు తన మోటార్ సైకిల్‌పై వెళుతూ సంతనూతలపాడు మండలం ఎండ్లూరుడొంక ప్రాంతానికి చేరుకునే సరికి తను వాహనం అదుపుతప్పి తీవ్రంగా గాయపడి రహదారిపై అపారస్మృతితో పడిపోయాడు. ఈ సంఘటనను అటుగా వెళుతున్న సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వి.అజయ్ బాబు పరిశీలించి సదరు వ్యక్తిని పోలీసు వాహనంలో ఎక్కించుకొని మానవతా లక్ష్యంతో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఎస్సై అజయ్ బాబు సేవలను పలువురు స్థానికులు ప్రశంసించారు.

# శిథిలావస్థలో చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాల భవనం

- సర్పంచ్, గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదు
- నిర్లక్ష్యంగా మండల విద్యాశాఖ అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాల భవనం పూర్తి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నట్లు స్థానిక మండల విద్యాశాఖ అధికారులకు మండల అధికారులకు స్థానిక ఎంపిటిసి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేకంగా కలిసి పలుమార్లు ఫిర్యాదు చేసినా ఇవేమీ మాకు పట్టవంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగిన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడంపట్ల గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనం సుమారు మూడుసంవత్సరాల నుండి స్లాబుమొత్తం పెచ్చులుపెచ్చులు ఊడి పూర్తిగా శిథిలావస్థకు చేరి ఎప్పుడు కుప్పకూలిపోతుందో తెలియని పరిస్థితి. పాఠశాలకు విద్యార్థులను పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం తొలగించి నూతన భవనం మంజూరు చేసి విద్యార్థులకు ప్రాణభయం లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు తరచూ కళ్ళ ముందు గొడవ పడుతున్నారని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జమ్ములపాలెం గ్రామంలో చోటుచేసు కుంది.బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామ వాస్తవ్యులు మేక విజయరాజు లక్ష్మీల పుత్రుడు మేక రవి చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువు సాగిస్తున్నాడు. రోజు తల్లిదండ్రులు చీటికిమాటికి గొడవపడటంతో ఎందుకు రోజు గొడవలు పడతారని ఇలా అయితే నేను బ్రతకను అని చెప్పి దుకాణంలో ఎలుకల పేస్టు తెచ్చుకొని తిని వాంతు చేసుకున్నాడు. వరుసకు తమ్ముడైన పిన్ని కొడుకు చూసి పెద్దవారికి చెప్పగా ఏమైంది అని అడిగితే ఎలుకలు పేస్టు తిన్నానని చెప్పేసరికి హుటాహుటిగా రవి బాబాయి పిన్ని అన్న ముగ్గురు బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఈ ఘటనపై ఏరియా వైద్యశాల ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది మెడికో లీగల్ కేస్ నమోదు చేశారు. మేక రవి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ పోస్టల్ ఉద్యోగానికి దరఖాస్తు చేసి తెనాలి పోస్ట్ ఆఫీస్ నందు పోస్టల్ సెక్రటరీగా నియమితులయ్యాడు. రెండు నెలలు గడిచిన జీతం రాకపోవడంతో తల్లికి చెప్పగా మళ్లీ చదువు కొనసాగించమని చెప్పటంతో అంగీకరించి కళాశాలకు వెళ్తున్నాడు.

# ముగిసిన బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సమావేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ సుబ్బారావు అధ్యక్షతన జిల్లా సమన్వయ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఇండియన్ బ్యాంక్ నాయకులు, జిల్లా నాయకులు హాజరై సభను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిబిఇఎఫ్ జాయింట్ సెక్రటరీ పివి కృష్ణారావు, ఎపిటిబిఇఎఫ్ వైస్ ప్రెసిడెంట్ కె.రాధాకృష్ణ, సెక్రటరీ కె.రామకృష్ణలను జిల్లా బ్యాంక్ ఉద్యోగులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాంక్ యూనియన్ ప్రెసిడెంట్ సుబ్బారావు, జనరల్ సెక్రటరీ రాజీవ్ రతన్ దేవ్, అసిస్టెంట్ సెక్రటరీ ఉమా శంకర్, జాయింట్ సెక్రటరీ ఎస్‌కె హసన్, బ్రహ్మయ్య నాయుడు, రిటైర్డ్ బ్యాంక్ ఫెడరేషన్ సెక్రటరీ రాజేశ్వరరావు, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజనల్ సెక్రటరీ పార్థసారథి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయ స్థలం కబ్జా




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శ్రీనివాస నగర్ మొదటి లైన్ సర్వే నంబర్ 969/1లో గల హౌస్ నెంబర్ 4-2-99 ఆస్తి యజమాని ముప్పా సుబ్బారావు తెదేపా నాయకుడు గతంలో బాపట్ల పట్టణంలో తెదేపా కార్యాలయం లేని కారణంగా తన స్థలాన్ని అధినేత పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను అధినేతకు సమర్పించినట్లు సమాచారం. ముప్వ సబ్బారావు అనారోగ్యంతో కాలం చెల్లించిన తర్వాత వారసుడు హరీష్ మద్రాసు నగరంలో సొంత కార్మాగారాలను చూసుకుంటూ ఉన్నాడు. సంవత్సరాలు గడిచే కొద్దీ ఆ స్థలం ఖాళీగా ఉండటంతో కబ్జాదారుడు ఆక్రమించి నక్క సత్తార్ రెడ్డికి విక్రయించినట్లు డాక్యుమెంట్స్ లో పొందుపరిచారు. గత వైసిపి ప్రభుత్వం లో ఆ స్థలం మరల రెండు చేతులు మారినట్టు సమాచారం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారానికి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు స్పందించి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి ఆ స్థలం నందు బోర్డును ఏర్పాటు చేశారు. తప్పుడు దస్తావేజులతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని కోరారు. ఈ ఘటనపై పట్టణ ఎస్సై విజయ్ కుమార్ ని వివరణ కోరగా ఫిర్యాదు అందిందని దీనిపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కదిరికి వివాహ ఆహ్వానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని పామూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ నాయకులు గుత్తి వెంకటరాజా కుమారుడు అనిల్ కుమార్ ఆదివారం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావును హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి తనవివాహానికి వచ్చి ఆశీర్వదించాలని వివాహ శుభలేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 7న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ మండల కేంద్రమైన సంతనూతలపాడులో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ ఉద్యోగుల సమైక్య ప్రతినిధి టి.జీవరత్నం, సిహెచ్ లాజర్, న్యాయవాది మంగలపూడి ఆదిత్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాలపర్తి శ్రీను మాదిగ, అట్లూరి అశోక్ మాదిగ, వంకాయలపాటి కోటేశ్వ రావు మాదిగ, అట్లూరి బిక్షాలు మాదిగ, సంతనూతలపాడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పాలపర్తి రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్ళనున్నారు.

## మాజీ సైనికునికి ఘన స్వాగతం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతా యపాలెంకు చెందిన లుక్కా నగేష్ 22 సంవత్సరాల పాటు సైన్యంలో పనిచేసి పదవీ విరమణ పొంది స్వగ్రామం చింతాయపాలెంకు విచ్చేశారు. ఈ సందర్భంగా కర్లపాలెం ముకుంద టీ స్టాల్ నుంచి నగేష్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పూలు చల్లుచు బాణాసంచా కాల్చుతూ స్వాగతం పలికారు. గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లుక్కా పవన్ కుమార్,కాటూరి దుర్గాప్రసాద్, ఈపురి నగేష్,కర్రీ బాలాజీ, ప్రసాద్ ,వెంకట దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ఢీకొని ఒకరి మృతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నడుచుకుంటూ రోడ్డుపై వెళుతున్న వ్యక్తి మోటార్ సైకిల్ ఢీకొని మృతి చెందిన సంఘటన ఉల్లగల్లులో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన శేషయ్య అను అతను తన ఇంటి వద్ద నుండి గ్రామంలోకి నడుచుకుంటూ వెళ్తుచుండగా మార్గమధ్యలో అద్దంకి దర్శి రోడ్ లోని నేల చాప్ట మీదుగా నడుచుకుంటూ వెళ్ళుచుండగా మోటార్ గుద్దడంతో నేలపై పడి తలకు ,తన రెండు కాళ్లకు బలమైన గాయాలు అయ్యాయి. క్షతగాత్రుని 108 అంబులెన్స్‌లో దర్శి ఆసుపత్రికి అక్కడ నుండి మెరుగైన వైద్యం కొరకు ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తీసుకొని అక్కడ మృతి చెందాడు. హాస్పటల్ నుండి వచ్చిన స్టేట్మెంట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.నాగరాజు తెలిపారు.

## ప్రత్యక్ష దైవాలైన తల్లిదండ్రులను నిరాదరణకు గురిచేయవద్దు

### ప్రజా గాయకుడు నూకతోటి శరత్‌బాబు

### ఖాసీం సంగీత దర్శకత్వంలో పాడిన ప్రత్యేక గీతం రికార్డింగ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: వర్ధమాన సంగీత దర్శకుడు ఖాసీం సంగీత దర్శకత్వంలో జయచంద్ర రచించిన తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేసే కొడుకులకు మేలుకొలుపుగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు ఖాసీం రికార్డింగ్ స్టూడియోలో రికార్డ్ చేశారు. త్వరలో ఈ పాట రిలీజ్ కాబోతుందని సంగీత దర్శకులు ఖాసీం తెలిపారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులను బిడ్డలు నిరాదరణకు గురి చేస్తున్నారని నిర్ధాక్షణంగా అనాధాశ్రమాలకు పంపుతున్నారని ఇది అమానవీయ సంఘటనని అన్నారు. ఇటువంటి వాటిపై సమాజాన్ని మేల్కొల్పే విధంగా ఈ గీతం ఉంటుందని, ఈ పాట ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని వారిరువురూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి గీతాలను ప్రజలు ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు.


## అభివృద్ధి సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ పెద్దపీట

### – ఎన్డీఏ కూటమి నాయకులు –

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శనివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం శనివారం ప్రకటించిన బడ్జెట్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు విశాఖస్టీల్ భారీ పరిశ్రమలకు ఇతర అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసి అధికంగా నిధులు మంజూరు చేసినట్లు అందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రానికి అధిక బడ్జెట్ నిధులు కేటాయింపుకు కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఆశీస్సులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారిపల్లె గ్రామానికి చెంది హైదరాబాదులో స్థిరపడిన కొట్టే శేషయ్య, వందన దంపతుల కుమారుడు మిథున్ కుమార్ చిన్నిల వివాహ వేడుకలు ఆదివారం హైదరాబాద్ జిల్లెలగూడ మహేంద్ర ఎలైట్ ఫంక్షన్ హాలు నందు జరిగాయి. వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిబాబురావు వెంట కెబిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కె.పి.నాయుడు, కదిరి కృష్ణ, కొట్టే శ్రీనివాసులు, నున్నా నారాయణ, బంధుమిత్రులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



# ఘనంగా 'శ్రీ కృష్ణలీలారింఛోళి' గ్రంథావిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని యన్‌టిఆర్ కళా క్షేత్రంలో ఆదివారం ఉదయం ప్రముఖ పద్యకవి, గిడుగు పురస్కార గ్రహీత డి.వి.యం. సత్యనారాయణ రచించిన 'శ్రీకృష్ణ లీలారింఛోళి' గ్రంథావిష్కరణ అవనిగడ్డ శాసనసభ్యులు పూర్వ ఉపసభాపతి డా.మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా జరిగింది. కళామిత్రమండలి (తెలుగు లోగిలి)- వివిఐటి సంస్థల సంయుక్తంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పద్యం తెలుగు వాడి ఆత్మ అని, భక్తి మానవుని సన్మార్గంలో నడిపించే ందుకు ఉపయోగపడుతుందని, సత్యనారాయణ రచించిన శ్రీకృష్ణ లీలారింఛోళి భక్తి పూర్వక పద్య కావ్యం సహృదయ హృదయ ప్రశంసా పాత్రమైనదన్నారు. సభకు కళామిత్రమండలి (తెలుగులోగిలి) జాతీయ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు, విశిష్ట అతిథిగా గుంటూరు వివా-వివిఐటి తరపున ప్రతినిధిగా విచ్చేసిన మోదుగుల రవికృష్ణ, గౌరవ అతిథిగా హాజరైన కళారత్న, సరస్వతీపుత్ర డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, ఆత్మీయ అతిథులుగా సాహితీ పోషకులు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), భాషావిభూషణ నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, ఖజానాశాఖ ఉప సంచాలకులు అన్నాపంతుల జగన్నాధరావు, కళా మిత్రమండలి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబులతోపాటు గాడేపల్లి దివాకర్ దత్తు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి ఘోర కవి సంపత్, యు.వి రత్నం తదితరులు కవి కృషిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సభకు కోవెల కుంట్ల బాలకోటయ్య, మిడసల మల్లికార్జునరావు, డా.సంతవేలూరి కోటేశ్వరరావు, బీరం అరుణ, మహతి తన్నీరు బాలాజీ, ఓరుగంటి ప్రసాద్, నాళం నరసమ్మ, కందుల మధు,నిమ్మల వెంకయ్య, బండారు సునీత, యన్.లక్ష్మీ నాంచారమ్మ తదితరులు నిర్వహణ సహకారాన్ని అందించారు.

## 7న హలో మాదిగ చలో హైదరాబాద్ జయప్రదం చేయండి



చీమకుర్తి,మేజరన్యూస్: మండలంలో చీమలమర్రి కమిటీ హాల్లో సమావేశంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయటం జిగింది.మాదిగ జాతి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి ఆగస్టు ఒకటిన ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న సందర్భంగా రేవంత రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తానా అని చెప్పి చేయకుండా ఆలస్యం చేస్తున్న సందర్భంగా ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు అనే మీటింగ్‌కీ హైదరాబాద్‌కీ ప్రతి ఒక్కరు రావాలని మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ కార్యదర్శి బుట్టి సాల్మన్, లాయర్ బాబురావు, తాతపూడి కొండయ్య, పాటిబండ్ల వంశీ, జడ సుగుణరావు, కర్ణ ప్రసాద్ మాదిగ, జడ కోటయ్య మాదిగ, విజయ కుమార్ మాదిగ, పాటిబండ్ల బాబురావు మాదిగ, బిరుదుల లింగయ్య మాదిగ,అత్యాల దావీదు, పాలేపోగు ఠాగూర్, తాతపూడి ఆదాము, మాగులూరి అబ్రాహాము, అవులూరి విజయబాబు, అత్యాల రోసియ్య, అవులూరి పౌలు, చెరుకూరి బాలయ్య, మాగులూరి రాకేష్, యలమంద, చిరంజీవి, ఇంజపల్లి యహోను, జక్రయ, పాటిబండ్ల బిక్షాలు, కోటేశరావు, కర్ణ ప్రేమ్ కుమార్, ఏసుదాసు, చిట్టిబాబు, పాటిబండ్ల చరణ్, ఎప్ర, దావీదు, కర్ణ సమేలు, పునీరి అదియ్య, అట్లూరి చింటూ, ప్రేమనాధం, గ్రామంలోనే యువ కులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ వైద్యశిబిరానికి విశేష స్పందన



జె.పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా జె.పంగులూరు మండలం రేణంగివరం గ్రామంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైటల్ హెల్త్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో రేణంగివరం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు బోరెడ్డి ఓబుల్‌రెడ్డి సహాయ సహకారాలతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు, కీళ్లవ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ రేణంగివరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని ఈ వైద్య శిబిరానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన బురెడ్డి ఓబుల్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి, జాయ్ హాస్పి టల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పసుపులేటి సుధీర్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ సౌమిత్ర పల్లవ్, దంత వైద్య నిపుణులు డాక్టర్ సరయు రెడ్డి, డాక్టర్ సుమంత్, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, శ్యామ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 5న వైసీపీ ఫీజు పోరును విజయవంతం చేయండి: మితికేల గురవయ్య

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించి సంక్షేమ పథకాలను అమలుచేయాలని వైసిపి అధినేత వైయస్ జగన్మో హనరెడ్డి పిలుపుమేరకు ఈ నెల 5వ తేది బుధవారం జిల్లా కేంద్రమైన ఒంగోలులో నిర్వహించనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని వైసిపి శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేల గురవయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీజు పోరు కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మితికేల గురవయ్య వైసిపి శ్రేణులను కోరారు.

## సోషలిస్టు విధానమే ప్రపంచానికి మార్గం

### ఎంసీ వెంకటేశ్వర్లు



మద్దిపాడు, మేజం ్యూస్: ప్రస్తుత సమాజంలోని రాజకీయ పరిస్థితులు కొన్ని కుటుంబాలకు మాత్రమే పరిమితమయ్యాయని ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తులు కరువయ్యారని కుల మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు నిలబడతారని నేటి సమాజానికి ఆదర్శ వంతులు కమ్యూనిస్టులేనని రాబోవు కాలంలో సోషలిస్టు విధానమే ప్రపంచానికి మంచి మార్గం అవుతుందని కమ్యూనిజం మాస పత్రిక సంపాదకులు, సిపిఐ సీనియర్ నాయకులు ఎంసి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద సిపిఐ శతజయంతి వేడుకలు సందర్భంగా సిపిఐ మద్దిపాడు శాఖ కార్యదర్శి టీ.వీ.శేషయ్య ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద కొత్తపల్లి గ్రామశాఖ కార్యదర్శి నల్లజర్ల శ్రీనివాసరావు, పెద కొత్తపల్లి శాఖల కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు పావులూరు అంజయ్య, నాతాని కోటిలింగం, ఎద్దు రవి, కోటిరెడ్డి, పాతపాటి శ్రీను, బొమ్మలు గోపి, నాగండ్ల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన పోలీసు ఉద్యోగులను సన్మానించిన అధికారులు



పొదిలి, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఐదుగురు పోలీస్ ఉద్యోగులను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ టి.వెంకటేశ్వర్లు ఎస్సై వి. వేమనలు ఆదివారం పూలమాలవేసి సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. పొదిలి పరిధిలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఉద్యోగులు పూర్ణచంద్రరావు, బాల మురళి, అమీర్ వలి, భరత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 55 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయితిలోని రాజుపాలెం గ్రామంలో అమృత కంటి హాస్పటల్ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో అమృత కంటి హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాఎఎ వరికుంటి భరత్ ఆధ్వర్యంలో డాక్టర్ రవింద్రలు 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 20 మందికి కంటి శస్త్ర చికిత్సకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి దోసపాటి వెంకట నారాయణ, గ్రామ పెద్దలు సూరర్. అంజయ్య, దాసపాటి ప్రసాదు, దోసపాటి లక్ష్మి నారాయాణ మరియు అమృత కంట హస్పటల్ వైద్య సిబ్బంది పాల్లోన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

## పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆకస్మిక తనిఖీ

## పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ, సిబ్బంది పనితీరుపై ఆరా

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కంభం, బేస్తవారపేట పోలీస్ స్టేషన్‌లను ఆదివారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డ్స్, సీడీ ఫైల్స్, పోలీస్ క్వార్టర్స్, ప్రాపర్టీ రికవరీ, స్టేషన్ పరిధిలోని మ్యాప్ మరియు తదితర అంశాలను పరిశీలించి, రికార్డ్స్ నిర్వహణలో సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని





కనుక దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. నేరాలు కట్టడికి గస్తీ ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్-112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, స్టేషన్‌లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ను క్రమబద్దీకరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరితో మాట్లాడుతూ అందరి ఆరోగ్య పరిస్థితులను గూర్చి ఆరా తీశారు. వృత్తిపరంగా, ఆరోగ్యపరంగా, కుటుంబ పరంగా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నది, మొదలైన విషయాలను వారితో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కంభం సీఐ మల్లికార్జున రావు, కంభం ఎస్సై నరసింహారావు, బివి పేట ఎస్సై రవీంద్ర బాబు, సిబ్బంది ఉన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ సిబ్బంది కీలకం: ఎస్పీ తుషార్‌డూడి

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ సిబ్బంది పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. ఫిబ్రవరి 2 ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన డీమొబలైజేషన్ ముగింపులో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల ప్లటూన్లను పరిశీలించారు. ఆ తర్వాత ప్లటూన్ల నుంఎతీ గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్, బ్యాండ్‌ను చాలా చక్కగా ప్రదర్శించారని సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయిలో సాయుధ బలగాలు ఉన్నాయన్నారు. జనవరి 20 నుండి ఫిబ్రవరి 2 వరకు ప్రతి ప్లటూన్లలో 40 మంది చొప్పున 8 ప్లటూన్లతో మొబిలైజేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. సబ్సిడీతో కూడిన వస్తు సరుకులు





పొందుటకు పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను, షాపింగ్ కాంప్లెక్స్‌ను రాబోయే రోజులలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వృత్తి, వ్యక్తిగత క్రమశిక్షణను పాటించడంలో జిల్లా ఏఆర్ విభాగానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాల పనితీరు ఉండాలని సూచించారు. పెరేడ్ గ్రౌండ్‌ను సుందరంగా తీర్చిదిద్దడం, మొబిలైజేషన్ ప్రక్రియలో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందిని, పెరేడ్ కమాండర్ ఆర్ఐ మౌలుద్దీన్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఏఆర్ డిఎస్పీ విజయసారథి, బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, సిసిఎస్ డీఎస్పీ జగదీష్‌నాయక్, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్, ఆర్ఎస్సైలు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 7న 'లక్షల డప్పులు - వేల గొంతులు'కు తరలిరావాలి

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంఆర్‌పిఎస్ నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: హైదరాబాదులో ఈనెల 7న జరిగే 'లక్షల డప్పులు- వేల గొంతులు' కార్యక్రమానికి మాదిగలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఏబిసిడి వర్గీకరణను అమలుపరచడంలో ప్రభుత్వాలు మేనమేషాలు లెక్కిస్తున్నాయన్నారు. దీనికి నిరసనగా హైదరాబాద్‌లో ఏడో తేదీన లక్ష డప్పులు వేల గొంతులు నిర్వహించి తమ నిరసనను తెలియజేస్తామని పేర్కొన్నారు. హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి ఏపి నుంచి కూడా వేలాదిగా తరలివస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరువీధి బాబురావు మాదిగ, ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు ప్రభుదాసు మాదిగ, పునూరి రామారావు, కోడూరి ఆదాము, గద్దల రమేష్, రాయపాటి సుబ్బారావు, కంభంపాటి రాజీవ్, మత్తల రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్యామల కాశిరెడ్డి కృషి అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి** ముక్కు కాశిరెడ్డి మాట్లాడుతూ మారుమూల కొండ ప్రాంతంలో పుట్టి అనేక ఇబ్బందులు ఎదుర్కొని పల్లె నుంచి పట్నానికి ఎదిగి నేడు పారిశ్రామికవేత్తగా రాజకీయ నాయకుడిగా వారి గ్రామానికి కాకుండా నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలకు ఏదో ఒకటి చేసి వారి విద్యాభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న శ్యామల కాశిరెడ్డిని కొనియాడారు. ఫౌండేషన్ అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేసేలా, ప్రభుత్వ పాఠశాల ఎదుగుదలకు కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి రాయల కాశాజాహ్నవి 20



వేలు వెలిగండ్ల జడ్.పి.హెచ్.ఎస్, రెండో బహుమతి ఎం.ఆనంద్ 15 వేలు కనిగిరి గవర్నమెంట్ హైస్కూల్, మూడో బహుమతి బిందుప్రియ 10 వేలు జెడ్‌పిహెచ్‌ఎస్ వెలిగండ్ల, కె.రోహిత్ జెడ్పీహెచ్‌ఎస్ ఇమ్మడిచెరువు నాలుగో బహుమతి 7 వేలు, ఐదవ బహుమతి నందిని కంచర్లవారిపల్లి జడ్పీహెచ్‌ఎస్ 5 వేలు నగదుతో పాటు మెడల్స్ అందజేశారు. పాఠశాల సిబ్బంది శ్యామల కాశిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్తిరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, వెంకటరెడ్డి, మీనిగా కాశయ్య, కొండు విజయభాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలట్), చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఈఓలు దేవీరెడ్డి రామిరెడ్డి, శ్రీనివాసచారి, జెవివి జిల్లా అధ్యక్షులు ఖాజా హుస్సేన్, ఉపాధ్యాయులు దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చేతల వెంకటరామయ్య, ఆవుల రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి** చేరుకున్న శ్రీ హర్షిణీ విద్యాసంస్థల చైర్మన్ రవికుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవితకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ ఏడాది నుంచి బాలికల ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి సన్నాహాలు చేయటం సంతోషకరమన్నారు. గత సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను నగదు బహుమతులు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ దాది ఆంజనేయులు, ప్రిన్సిపాల్ నారాయణ, రమేష్, రవిచంద్ర, ఏవో యాంకర్ శ్రీనివాస్‌రావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు హుషారైన నృత్యాలతో ఉర్రూతలూగించారు.